ఆదివిష్ణు

జేబులోంచి సిగరెట్టు తీసి ముట్టించాడు అది వెంగటానికి నాలుగు పుల్లలు ఖర్చయ్యాయి. ఆ దగ్గర్లో ఉన్న వంతెనమీద కూర్చున్నాడు. కాలు మీద కాలువేసి పై కాలిని కదల్చడం ప్రారంభించేడు.

తుకారాం!

వాడు కారా కిళ్లీలు వేస్తాడు. వాడి నోట్లో కిళ్లీ ఉన్నప్పుడు వాడిపక్క నించోడమే ఒక పెద్ద శిక్ష. వాడు మత్తుగా మాట్లాడుతాడు. ఆ మాటలు వింటూంటే చిరాకు. వాడు వెకిలిగా నవ్వుతాడు. వాడు నవ్వినప్పుడు బైటపడే ఆ ఎఱ్ఱటి పళ్ల మధ్య నల్లటి జీర చూస్తుంటే అసహ్యం.

అలాటి తుకారాం, కారా కిళ్లీ నములుతూ వెకిలిగా నవ్వుతూ ఇంతమాట తనముందే అనేశాడు. అచ్చోసిన ఆంబోతులా ఉన్నాడు గనక సరిపోయింది. లేకపోతే రెండు వాయించేసనే మరి.

ఒకనాడు సావిత్రికి తన గురించి గొప్పలు వ్రాసింది. వీడు వ్రాసిన వివరాలకి ఆ పిల్ల ఆనందించి తన పరిచయాన్ని కోరింది. అనగా— ఇప్పుడు తమ మధ్య ఇన్ని ఉత్తరాలు నడిచినందుకు ముఖ్యమైన కారణం తుకారాం!

ఆ వేళ రోడ్డుమీద వెన్నెల సిగ్గు లేకుండా పగలబడి నవ్వుతోంది. వాతావరణం చల్లగానూ వుంది. సముద్రపు గాలి మెల్లగా మెల్లగా వీస్తూనేవుంది.

గౌరీపతి ఇంకా నడుస్తూనే ఉన్నాడు. టైం పదిగంటలు దాటింది. పదింబావు అయ్యింది. గౌరీపతి నడకవేగం తగ్గించలేదు.

వెనగ్గా స్కూటరు రావడం, హారను వాయించి— గౌరీపతి పరాకుని హెచ్చరించి మరీ వెళ్లిపోవడమూ జరిగింది. గౌరీపతి రోడ్డు దిగి పక్కన నుంచున్నాడు.

వెనక్కి తిరిగి చూశాడు. వూరు దాటి చాలా దూరం వొచ్చినట్టు గమనించలేదు. నడుస్తుంటే టైమూ, దూరమూ రెండూ తెలీలేదు.

ఇంతాచేసి ఇప్పుడు ఎద్దేవా చేస్తాడు రాస్కెల్!

కోపంలో సిగరెట్టు దమ్ము గట్టిగా పట్టిం చాడేమో గొంతంతా మండిపోయింది. కళ్లవెంట నీరూ కారింది. తెప్పరిల్లుకోడానికి రెండు క్షణాలు పట్టింది.

ఈ మాటు సిగరెట్టు పొగ నెంపాదిగా పీల్చాడు. మెల్లిగా పొగ ఒదిలాడు. నోరంతా చేదుగా ఉండంబి మూలంగా పక్కపొడి నోట్లో వేసుకున్నాడు.

ఆ రుచి తగలగానే కొత్త ఉత్సాహం పొంగింది. ఏకబిగిని రెండు దమ్ములు పట్టించేడు.

తుకారాం లౌక్యుడు. లేకపోతే వాడిన్ని రంగులెలా మార్చగలడు? ఇంత గొప్ప నటుడెలా కాగలడు?

మొదట్లో తనకీ రకమైన స్నేహంపట్ల అభిమానంలేదు. ఎక్కడో ఏదో వూళ్ళో ఉన్న వ్యక్తికి అనేక విషయాలపైన ఉత్తరాలు వ్రాసి వాటిపైన అవతలివాళ్ల అమూల్యాభిప్రాయాలూ, వాళ్ల ఆదర్శాలూ, ఆశయాలూ కనుక్కోవాలనే మహత్తర జిజ్ఞాస తనకిలేదు.

తుకారాంకి చాలా వూళ్లనుంచి చాలా ఉత్తరాలొచ్చేవి. ఆడ, మగ అనే వ్యత్యాసంలేదు. ఈ స్నేహితులకి వూరూరా సంఘాలూ ఉన్నాయి. అప్పుడప్పుడు సమావేశాలు జరపడమూ కద్దు. దీనికోసం ప్రత్యేకంగా ఒక శీర్షిక నడుపుతూ, ప్రతి ఆదివారం— ఆ శీర్షికలో కొత్త సభ్యులూ, వాళ్ల చిరునామా, వాళ్ల వ్యాపకాలూ వగైరా ప్రచురించి పాత సభ్యులకు పరిచయ భాగ్యం కలుగజేస్తోంది ఒకానొక దినపత్రిక. తుకారాం ఈ కార్యక్రమాల్లో తలనిండుగా మునిగి తిరిగే మనిషి.

అతను తనతోపాటు చదువుకున్నాడు. తను బి.ఏ. పూర్తిచేసిన గుమస్తా. అయినా తుకారాం బి.ఏ.పరీక్ష కాలేదు. ఈ పరీక్షలూ, ఉద్యోగాలూ అతనికి అనవసరమని అతనే చెప్తూంటాడు. వూళ్ళో వాళ్ల నాన్నగారికి మంచి పలుకుబడితోపాటు లక్షలూ ఉన్నాయి. గొప్ప వ్యాపారమూ ఉన్నది. మనిషనే వాడికివి చాలవూ? వేరే/ఉద్యోగాలెందుకు? దమ్మిడీకి కొరగాని ఈ పరీక్షలెందుకు?

ప్రతి సాయంత్రం— తుకారాం స్నానం వగైరా ముగించి, ముస్తాబై వూళ్ళో ఫాన్సీకార్నర్‌లో నించుంటాడు. బుగ్గన కారాకిళ్లీ చేతిలో సిగరెట్టు పాకెట్టూ తప్పనిసరిగా ఉండాలి. ఒచ్చేపోయే మనుష్యుల్ని వోరగంటితోనూ, కారాకిళ్లీ నోటితోనూ నవ్వు మొహంతోనూ పలకరించడం అతని హాబీ!

పాతికేళ్లయినా లేని తుకారాం ఫస్టుక్లాసు లౌక్యుడని మళ్లీ అనుకున్నాడు గౌరీపతి.

పున్నమి. పుచ్చపువ్వులాంటి వెన్నెల్ని హాయిగా అనుభవించే భాగ్యాన్ని తుకారాం మాట పూర్తిగా తినేసింది. మనిషిని చిత్రవధచేసినట్టు మాట్లాడాడు.

సావిత్రి తుకారాంకి ఉత్తరాలు వ్రాసేది. 'అన్నయ్యా!' అని సంబోధిస్తూ ఎంతో తీయగా, హాయిగా వ్రాసేది. తుకారాం ఆ ఉత్తరాలన్నీ తనకి చూపించేడు. నిజానికి చాలాచక్కగా ఉత్తరాలు వ్రాయగలదు సావిత్రి.

తనకొచ్చిన మొదటి ఉత్తరం 'గౌరీపతి అన్నయ్యగార్కి' అని ప్రారంభించి వ్రాసింది. వాళ్లమ్మకీ నాన్నకీ గౌరీపతి ఒక్కడే సంతానం. సావిత్రి ఉత్తరం, ఆ పిల్ల సంబోధనా అతని గుండెల్లో ఆనందాన్ని నింపింది. ఒక నూతన అనుభూతినీ, ధరకట్టలేని ఆనందాన్నీ గౌరీపతి పొందేడు. ఈ జీవితానికీ భాగ్యం చాలనీ అనుకున్నాడు.

తుకారాంకి తన మనసు తెలీదు. అతను రంగుటద్దాల్లో ఎదటివాడిని చూస్తాడు. గనకనే అనుక్షణం అతను ఆత్మవంచన చేసుకుంటున్నాడు.

సావిత్రికి రాసే ఉత్తరాల్లో ఆ పిల్లని 'చెల్లీ' అని సంబోధిస్తూగూడా— అతని హృదయంలో ఓ మూలగా 'కోరిక' దాచుకున్నాడు తుకారాం! పైపెచ్చు నోటికొచ్చినట్టు వాగడం!

ఛీ......ఎందుకీ విలువలేని మనుషులు?

ఇంతా చేస్తున్న తుకారాం అంత నిబ్బరంగా ఎలా నవ్వగలడో మరి. అతనంటాడు—

"నిజం భాయ్! ఆడపిల్లలకి ఉత్తరాలు వ్రాయడంలోగల సరదా మరి దేన్లోనూలేదు. కాపోతే సభ్యత అనేది లోకానికి భయపడైనా పాటించాలి గనుక ముసుగుతో అవసరం కలిగింది. చెల్లీ అని వ్రాయకపోతే అవతల్నుంచి రెండో ఉత్తరం రానే రాదసలు. గనకనే ఈ పథకం. పైగా— ఇది మొగవాడొక్కడే ఆడుతూన్న నాటకంకాదు. ఆడ శాల్తీలూ చేతులు కలపాలి. మొన్నీ మధ్య నా ఫ్రండొకడు పెళ్లిచేసుకున్నాడు. వాడు ఆ అమ్మాయికి, నేనిప్పుడు సావిత్రికి రాస్తున్నట్టే ఉత్తరాలు రాసేవాడు మునుపు. దీన్నేమంటావ్ మరి? కాబట్టి పలకరింపుల్లో పట్టించుకోవలసిందేమీ లేదు. కొంపలూ మునిగిపోవు."

తుకారాం రాటుదేరిన మనిషి. అతన్ని ఒప్పించడం తన చాతనయ్యే పనికాదు. ఎవడి అభిప్రాయాలు వాడివని అతనెంత దారుణంగా మాట్లాడుతున్నా వినిపించుకోనట్టు నటిస్తే, చివరికి తననే వేలెత్తి చూపించాడు.

సావిత్రికి ఉత్తరాలు వ్రాయడంలో గౌరీపతికి తప్పు కనిపించలేదు. అలాగే ఆ పిల్లానూ. కానీ ఆమె చేసిన తప్పు ఒక్కటి— తనకి ఉత్తరాలు వ్రాయడం ప్రారంభించిన తర్వాత మెల్లిగా తుకారాంకి వ్రాయడం తగ్గించుకుంది. ఇది అతనికి కడుపు మంటగా తయారైంది. కసితో తనని గోలపెట్టాడు, అదీ పదిమందిలోనూ—

"ఈ మధ్య సావిత్రీదేవికి మా పైన దయ తప్పింది. మాకంటే యోగ్యుడు దొరికాడుగా— ఇక మేము కనిపిస్తామా? వల్లకాడా? వారానికి రెండు ఉత్తరాలొచ్చేవి. అలాంటిది రెండు నెలలయ్యింది, ఇప్పటికొచ్చి ఒక్క ఉత్తరమూలేదు. పది ఉత్తరాలు పోస్టుచేశాను. కనీసం అందినట్టయినా రాయలేదామె. ఇదేనా మర్యాదా?"

అతనీ మాటలంటూండగా గౌరీపతి నవ్వడం తప్పయింది. దాచుకున్న అతని ఈర్ష్య ఒక్కసారిగా విజృంభించింది,

"అవునుమరి— కథలు వ్రాసేవాళ్లమీద ఆడకూతుళ్లకి మోజు పెరిగిపోతుందని ఎవరో అన్న మాట తప్పుగానేగాదు. ఇదివరికు నమ్మలేదుగానీ ఇప్పుడిక నమ్మక తప్పడంలేదు."

"నోర్ముయ్." అన్నాడు పతి.

"నా నోరెందుకులే గురూ! నేనెంత వాగినా విలువా, మన్నా? నీ నోరు తెరుస్తే కవిత్వం, రాస్తే కావ్యం! సావిత్రిలాంటి పిచ్చుకమ్మలున్నంతవరకూ నిక్షేపంగా వర్ధిల్లు!" అన్నాడు తుకారాం నిష్ఠూరంగా.

"నువ్వనేదాంట్లో అర్థమేమైనా ఉందా? సావిత్రి ఎవరు? నేనెవరు? మా ఉత్తరాల్లోగానీ, మనసుల్లోకానీ నువ్వూహిస్తున్న నీచం ఉండదసలు. వాళ్లెవరో ఒకనాడు నువ్వే చెప్పావ్ నాకు."

"అప్పుడు కొందర్నే చెప్పాను. ఇప్పుడు కావలిస్తే నీబోటి ఆదర్శ రత్నాలని వందల్లో చెప్తాను. శ్రీరంగనీతులు పలక్కు. నీ గుండెమీద చేయి వేసుకు చెప్పు. నీకా పిల్లమీద సదభిప్రాయమే ఉందా?"

"గౌరీపతి తుకారాం కాదు".

"అలాగేం. కనిపించే ప్రతి ఆడపిల్లా నా సోదరని చెప్పుకునే గౌరీపతుల జాతకం తుకారాంకి బాగా తెలుసు భాయ్!.....నాకు అసూయ ఉంది. అది నీ ఒక్కడిమీదే కాదు".

—గౌరీపతి చేయి చురుక్కుమంది. సిగరెట్టు అవరంటా కాలిపోయింది. దాన్ని కిందపారేసి చెప్పుతో తొక్కేడు.

అక్కడ్నుంచి లేచి, వూరివైపు నడక ప్రారంభించేడు. ఇంతకుమునుపు కనిపెట్టలేదుగానీ ఇప్పుడతని కాళ్లు నొచ్చుతున్నాయి. ఒంట్లో నిస్సత్తువ గానూ ఉంది. సమయానికి బందరుకోటనుంచి సిటీబస్సు ఒచ్చిందిగానీ లేకపోతే ఇంటికి ఏ స్థితిలో వెళ్లేవాడో మరి.

* * *

సావిత్రి దగ్గర్నుంచి మూడుత్తరాలొచ్చేయి. ఒక్కదానికీ జవాబు వ్రాయలేదు గౌరీపతి. అసలు సావిత్రికి ఉత్తరాలు వ్రాయరాదనే నిర్ణయానికి వచ్చేడు.

వారం రోజులక్రితం అడ్రసు వ్రాసి ఉంచిన కాళీ కవరు అతని జేబులో బాగా నలిగిపోయి ఉంది. రెండు మూడు మాట్లు ఉత్తరం వ్రాశాడుగానీ కవర్లో పెట్టి పోస్టు చేయడానికి మనసొప్పక— వ్రాసిన కాగితాలన్నీ చించేయడంగూడా జరిగింది.

మళ్లా సావిత్రి దగ్గర్నుంచి పెద్ద ఉత్తరం వచ్చింది. పత్రికలో ప్రచురించిన తన కథ గురించి చాలా రాసి, కొంచెం కోపాన్ని అభినయిస్తూ ఉత్తరాలకి జవాబులు వ్రాయని పెద్ద రచయిత అన్నగారు దీనికైనా తీరుబడి చేసుకుని జవాబు వ్రాయకపోతే నిరాహారదీక్ష ప్రారంభించడం ఖాయమనే అల్టిమేటమ్‌తో పూర్తిచేసింది.

గౌరీపతి నొచ్చుకున్నాడు. ఇంత చనువుగా వ్రాస్తున్న సావిత్రినేనా తుకారాం అనుమానిస్త? ఆ పిల్లనేనా తక్కువచేసి మాట్లాడుత?

ఇంతా అనుకున్న గౌరీపతి ఆ ఉత్తరానిగ్గూడా జవాబు వ్రాయలేదు. ఆ రాత్రి పడుకునే ముందు మాత్రం సావిత్రి ఉత్తరాల గురించీ, తన ప్రవర్తన గురించీ రెండు ముక్కలు డైరీలో వ్రాసుకున్నాడు.

నాలుగు రోజుల తర్వాత సావిత్రి దగ్గర్నుంచి ఒచ్చిన మరో ఉత్తరాన్ని చదవడానికిబదులు ఒంటరిగా కూర్చుని ఏడ్చేడు. చదవకుండానే చించి పారేశాడు. ఆ రాత్రి డైరీలో వ్రాసుకున్నాడు—

'సావిత్రి ఉత్తరం చదవకుండానే చించేను. ఉత్తరమైతే చింపగలిగేనుగానీ— దాన్లో వ్రాసిన ప్రతి అక్షరాన్నీ వూహించగలను. తుకారాం గుర్తుకొస్తూంటే భయంగా ఉంది. వాడు మా పాలిట యముడు.'

ఫాన్సీ కార్నర్‌లో తుకారాం చాలామాట్లు కనుపించేడుగానీ చూడనట్లు తప్పించుకు వొచ్చేవాడు గౌరీపతి. కానీ ఓ ఆదివారం ఉదయం స్వయంగా తుకారామే గౌరీపతి ఇంటికి వచ్చేడు. వొచ్చీ రావడంతోనే ప్రారంభించేడు—

"నన్ను క్షమించాలి గురూ! ఏదో ఉద్రేకంలో నిన్ను మాటలని నొప్పించినమాట నిజమే కావచ్చు. అంతమాత్రంచేత పగపట్టినట్లు నన్నుచూచిగూడా తలొంచుకు పోతున్నావు నువ్వు. ఒకటే రెండు రోజులైతే సహించగలను. చూస్తూంటే నెలలు

గడిచినా నీ పద్ధతి మార్చుకోలేకపోతున్నావు. మారిచి పోయావు. మన నాలుగేళ్ల స్నేహాన్ని దూరం చేయకు. బ్రదర్! సావిత్రి అనే ఆడపిల్ల గురించి మనిద్దరం ఏకాభిప్రాయానికి రాలేదనే నెపం కొద్దీ నన్ను వెలివేయకు. నీకూ తెలుసు నేను చాలా మంచివాడినని. స్నేహమంటే ప్రాణం పెట్టే మనిషినని. నాకు నీ స్నేహం కావాలి. మన అభిప్రాయాలు గాలికి వదిలిపెడదాం. నువ్వు నన్నూ, నేను నిన్నూ ద్వేషించుకోవద్దు."

ఆ మాటలంటూండగా తుకారాం కళ్లల్లో నీళ్లు నిలిచేయి. గౌరీపతి తుకారాం భుజం తట్టి మెల్లిగా నవ్వేశాడు. తుకారాం కళ్లు తుడుకుంటూ అన్నాడు—

"చాలు బ్రదర్! ఇప్పుడు వెయ్యేనుగుల బల మొచ్చిందినాకు. చాలా సంతోషంగా ఉంది."

గౌరీపతి భవదీయుడికి బాగా తెలుసు. ప్రస్తుతం అతను తోటి కథకుడు, తోటి ఉద్యోగిను. బక్కగా, రెనటలా, ఎత్తుగా, ఎర్రగా ఉంటాడు. అతని మీసాలు మరింత ముచ్చటగానూ, ఆ ఆకారానికో హొదాగానూ ఉంటాయి. అతను నిజానికి చాలా మంచివాడు, కొంచెం పసిమనసు గలవాడూను.

గౌరీపతి మావూరివాడు. నాతోపాటు చదువు కున్నాడు. నా చదువు పూర్తికావడంతోనే ఉద్యోగ రీత్యా నేనీ వూరు రావడంతో మా యిద్దరిమధ్య కొంచెం దూరంలాటిది కలిగింది.

కానీ, ఏనాడు ఆఫీసు ఆర్డరు చూచి గంతు లేశాను. గౌరీపతి అనబడే నా స్నేహితుడు ప్రమోషనుమీద మా ఆఫీసుకి బదిలీ కావడం నాకు నిజంగా సంతోషం కలిగించింది.

గౌరీపతి ఈవూరికి రాకపోతే మా వూళ్లో జరిగిన పై కథ నాకు తెలిసేదికాదు. అంతమాత్రం చాత అతనొచ్చిన వెంటనే నాకీ కథ చెప్పలేదు.

నాలుగు రోజులుపాటు అతను మా అద్దె గదిలో 'గెస్టు'గా ఉన్నాడు. అప్పటికే నాలుగు జీవాలు మా గదిలో నివసించడంవల్ల అతనికోసం ప్రత్యేకంగా మరోగది వేట తప్పనిసరైంది. కానీ ఓ పట్టాన దొరికింది కాదు.

ఓరోజుదయం పదకొండు గంటల ప్రాంతాల

తప్పు

మా ఆఫీసుకి ఓ పొడుగుపాటి అమ్మాయి వొచ్చింది. రెండు జడలూ, ఓ జడలో గులాబిపువ్వూ. ఎడం చేతికి వాచీ. ఖరీదైన దుస్తులూ—చప్పున చెప్పొచ్చు. కాలేజీలో చదువుతూన్న, కాలేజీ మొన్నీ మధ్యనే వొదిలిన ఆడపిల్లని.

మా ఆఫీసులో కుర్రవాళ్లెక్కువ. ఆ అమ్మాయిని చూడగానే ఆఫీసు వాతావరణంలో చెప్పుకో దగ్గ మార్పు కనుపించింది. ఆ అమ్మాయి ఆఫీ సంతటినీ కాసేపు తన అందమైన కళ్లతో పరీక్షించింది. ఆఫీస్ ప్యూన్ మునుస్వామి నేదో అడిగింది.

మునుస్వామి గబగబా గౌరీపతి సీటు దగ్గరికొచ్చి ఏదో మెల్లిగా చెప్పేడు. గౌరీపతి మా ఆఫీసుకి కొత్తవాడవడం మూలంగానూ, అతనికోసం ఓ సివి లైజ్డ్ యువతి ఆఫీసుకి రావడంతోనూ— మావాళ్లందరూ సస్పెన్సులో మునిగిపోయేరు.

గౌరీపతి సీట్లోంచి లేచేడు. ఆ అమ్మాయి దగ్గరి కెళ్లాడు. మరి కాసేపట్లో యిద్దరూ కలిసి బైటకెళ్లిపోయేరు. నిజం చెప్పద్దూ— ఆక్షణంలో గౌరీపతిమీద 'ఇది' అని చెప్పలేని భావ మేదో కలిగింది గానీ వెంటనే దాని మర్చిపోటానికి సర్వ విధాల ప్రయత్నించేను.

ఆ సాయంత్రం రూముకొస్తూ దార్లో ఆమె గురించి చెప్పేడు. గౌరీపతి. ఆమెపేరు సావిత్రిట! కొన్నాళ్ల క్రితం అతనికి కలం స్నేహితురాలుట. తను యీవూరి ఆఫీసుకి బదిలీ అయినట్టు తెలిసి చూడటానికి వొచ్చిందిట.

ఆ రాత్రి పడుక్కునేముందు గౌరీపతి మిగతా కథ గూడా చెప్పేడు. కథలో పరిచయమైన తుకారాంనీ, అతని నిజాయితీని మెచ్చుకోక తప్పింది కాదు. తన అభిప్రాయాల్ని తప్పప్పులో ప్రమేయం లేకుండా కుండ బద్దలు కొట్టినట్టు చెప్పుకోగల తాహతు ఎందరికుంది? గౌరీపతి ఈవూరొస్తున్నట్టు సావిత్రికి ఉత్తరం రాసింది తుకారాంట!

మరుసటిరోజు గౌరీపతి అన్నాడు—

"నా కెలాగో రూము కావాలి. మొదట్లో సావిత్రిని పలుకరించరాదనే అనుకున్నాను గానీ, ఇప్పుడు రూములేక నే పడుతూన్న అవస్థ కంటె సావిత్రి వాళ్లింట్లో ఓ గది తీసుకోవడం మంచిదనుకుంటున్నాను."

"నువ్వీ విషయం ఆ అమ్మాయితో చెప్పేవా?"

"సావిత్రే నన్ను అడిగింది—అభ్యంతరం లేకపోతే వాళ్లింట్లో ఉండిపోవచ్చని. అఫ్‌కోర్స్—రెంట్ పే జేస్తాననుకో."

"అదృష్ట జాతకుడివి. ఒక అందమైన ఆడపిల్ల యింట్లో కాపురం అందరికీ దొరకమంటే దొరుకుతుందా?" అనేశాను. కాదంటే అలా అని నోరు జారాను.

నేనీ మాట అనడంతోనే అతను చాలా సీరియస్‌గా మారిపోయేడు.. తల దించుకుని నిష్ఠూరంగా అన్నాడు.

"నువ్వూ తుకారాంలాటి మనిషివే. మీ కందరికీ చాలా దారుణమైన ఆలోచనలున్నాయి."

నేనేం మాటాడలేదు. నే నన్నది తప్పని వొప్పుకోడానికి సిగ్గుపడను. కానీ నేను తుకారాంలాటి మనిషిని కాను. సాధ్యమైనంతవరకూ నా అభిప్రాయాలు దాచుకోడం అలవాటు నాకు.

* * *

గౌరీపతి సావిత్రి వాళ్లింట్లో మకాం పెట్టినట్టు వారం రోజులు తిరక్కుండానే ఆఫీసంతటికీ తెలిసింది. వాళ్ల 'దారుణమైన ఆలోచనలు' నేనూ విన్నాను. గౌరీపతి విషయం తెలిసినవాడిని గనక వాళ్లని హెచ్చరించడం గూడా జరిగింది. ఏమైతేనేం 'కొత్త పక్షి దేవాంతకుడు' అనే కామెంట్ ఆఫీసులో విజృంభించేసింది.

ఏదో సభలో విన్నాను. వివరాలన్నీ గుర్తుకు లేవుగానీ మనసుకి నచ్చిన ఈ ఒక్క వివరమూ గుర్తుకున్నది. 'నేటి కథా సాహిత్యం' అనే విషయంపైన వయస్సులో పండిపోయిన పెద్ద రచయితలు మాట్లాడుతూ ఈనాటి యువ రచయితల మీద ఓ విసురు విసిరేరు. ఇప్పుడు కథలు రాసే కుర్రాళ్లు కేవలం 'లవ్ స్టోరీస్' వ్రాసి ఆడపిల్లల దగ్గర్నుంచి ఉత్తరాలు రాబట్టుకోడమే ఒక ధ్యేయంగా పెట్టుకున్నారని ఉద్ఘాటించారు.

ఇది విన్న ఓ యువ రచయిత చప్పున వేదిక ఎక్కి తన ఆవేశాన్ని గంభీరోపన్యాసం ద్వారా తెలియజేశాడు. పెద్దలన్నట్టు ఆడపిల్లల మన్ననలు పొందుతూన్న కుర్ర రచయిత నిజానికి అదృష్టవంతుడనీ, ఆ రోజుల్లో వూరికో రచయితైతే ఈనాడు ఇంటికో రచయితై 'కాంపిటీషన్' పెరిగి రోజురోజుకీ నూతనమైన ప్రయోగాల్తో కొత్త కొత్త పద్ధతుల్ని ప్రవేశపెట్టి కథా రచన స్థాయిని పెంచిన కుర్ర రచయితకి వొస్తూన్న ఈ అభినందనలని సహించలేక పోటీలు లేని ఆ రోజుల్లో ఘనుల మనిపించుకున్న 'పెద్దయ్య' గార్ల విసురులో కేవలం ఈర్ష్య కనిపిస్తుందని తిరిగి అంటించాడు.

ఏతావాతా చెప్పొచ్చేదేమిటంటే గౌరీపతి కిదంతా తెలుసు. అలాంటప్పుడు జనం ఏమనుకుంటేనేం అని తుడిచిపెట్టుకు తిరగాలి. కానీ అలా జరగడం లేదు. అదీగాక అతను సావిత్రితోపాటు షికార్లకి వెళ్లేది నిజం, వాళ్లింట్లో వారానికి రెండు రోజులు భోంచేసేది నిజం, తీరిక సమయాల్లో ఆమెతో చీట్లాట ఆడేది నిజం. జనం అనుకునేందు కివి చాలవు?

గౌరీపతి సావిత్రిని సొంత తోబుట్టువులా చూస్తూన్నా నంటాడు. చెల్లీ అని పిలుస్తూన్నా నంటాడు. ఇది నాకు నచ్చదు. నాతోపాటు పుట్టిన ఆడపిల్లనే చెల్లీ అనుకుని నా చుట్టూ 'పరిమితి' ని కట్టుకున్న నాలాటివాడు పరాయి ఆడపిల్లని స్నేహితురా లంటాడు. గాని 'చెల్లి' అనడానికి చప్పున వొప్పుకోడు. చెల్లీ అనే దాన్లో ఉన్న పవిత్రత నేస్తురాలనే దాన్లో లేదంటే నేనొప్పుకోను. ఇదీ నా అభిప్రాయం. అవుతే అంత మాత్రాన నాకు నచ్చిన కాకరకాయ పులుసు అందరికీ నచ్చాలని ఎక్కడుంది? కొందరి కది చేదుగానూ ఉండచ్చుగదా!

ఏమైతేనేం గౌరీపతి నాకు విడ్డూరంగానే కనిపించేడు. అతని చర్యలన్నీ చిత్రంగానే ఉన్నాయి. ఒకనాడు తుకారాం ములుకుల్లాటి పలుకులు విని భయపడి సావిత్రికి ఉత్తరాలే వ్రాయకూడదని

నిర్ణయించుకున్న గౌరీపతి, ఆపిల్ల వొచ్చి ఆహ్వానించగానే ఆ యింట్లో చేరేడు; అతి చనువుతో తిరుగుతున్నాడు.

విశ్వనాథం సావిత్రి మేనత్త కొడుకు. అతను విశాఖపట్టణంలో ఎమ్మే చదువుతున్నాడు. సెలవులకి ఈవూరొచ్చాడు. చాలా నెమ్మదస్తుడు. అమాయకుడన్నా నాకేం అభ్యంతరంలేదు. జీనియస్సులంతా అమాయకులేనని ఉదాహరణలిచ్చి గూడా అతన్ని సమర్థించగలను. బావ కాబట్టి, బావైన తరువాత కొంత చనువుంటుంది గనుక సావిత్రి అతన్ని వేళాకోళం చేయవచ్చు. అంత మాత్రానికే గౌరీపతి సంబరపడిపోయేవాడు. తనూ అతన్ని వేళాకోళం చేయడానికి ప్రయత్నించేవాడు.

కథలు వ్రాసేవాళ్లలో నూటికి తొంభై మంది మంచి మాటకారులని ఓ మాటకారి కథా రచయిత అతని సన్మాన సభలో కళ్లజోడు తీసి మరీ చెప్పేడు గనుక ఆ థియరీ ప్రకారం గౌరీపతి మంచి మాటకారే కావచ్చు. అవుతే ఆ మాటకారితనం విశ్వనాథం మీద కావాలని ప్రయోగించడం థియరీ చెప్పిన పెద్దమనిషి ఒప్పుకోడు.

ఓనాడు సాయంత్రం విశ్వనాథం మా రూము కొచ్చేడు. గుమ్మం దగ్గరెంతసేపట్నుంచి తచ్చాడుతున్నాడో గాని, నేను స్నానం చేసి రూములోకి వొస్తూ అతన్ని చూసేను. లోపలికి రండని పిలుస్తేనేగానీ అతనులోపలికి రాలేదు. సిగ్గుపడుతూనే వొచ్చాడు. బట్టలు మార్చుకున్నాను. ఇద్దరం చాపమీద కూర్చున్నాం. సిగరెట్టు ముట్టించేను. నేను చూస్తుండగా విశ్వనాథ మెప్పుడూ సిగరెట్టు కాల్చలేదు. కానీ, ఆనాడు అతనూ సిగరెట్టు ముట్టించేడు. ఆ వాలకం చూస్తూంటే కొత్త పిచ్చనిపించింది.

"ఇది మొదటిసారిగా కాల్చడ మనుకుంటాను" అడిగేశాను. అతను తలూపి—

"అవునండీ ! మగాడు సిగరెట్టు కాల్చుతేనే ప్రయోజకుడట. మీ గౌరీపతిగారు తెగ కాల్చేస్తారు" అన్నాడు దగ్గుతూ.

"అవుతే, ఇంకేం, ఇంకాస్త ప్రయోజకులు కావాలనుకుంటే నాలుగు కథలూ వ్రాయండి" అన్నాను నవ్వేస్తూ.

"నాకే గనక కథలు వ్రాయడమొస్తే రెండేళ్ల క్రితమే సావిత్రిని పెళ్లి చేసుకునేవాడిని."

నవ్వూ, జాలీ రెండూ కలిగేయి. టాపిక్ మార్చాలనే ఉద్దేశంతో—

"ఈ వేళప్పుడు హాయిగా ఇంటిదగ్గర కూర్చుని మీ సావిత్రిగారితో ఖబుర్లు చెప్పుకోక యిలా వొచ్చేశారేం ?"

"బలేవారే! సావిత్రి ఇప్పుడు మనస్తో ఎందుకు మాటాడుతుంది మాస్టారూ ? అందుకు బ్రైమేదసలు ? మీ గౌరీపతిగారూను, ఆవిడానూ సినిమాకి వెళ్లిపోయారు."

"పోనీ .... మీరూ వెళ్లలేకపోయారు ?"

"అందుకేగా ఇక్కడి కొస్తా. రండి. మనమూ వెడదాం."

అతని కేమని చెప్పాలి ? ఎలా చెప్పాలి ?

"సావిత్రివాళ్లు వెళ్లిన సినిమాకే వెడదామా?"

37 వ పేజీ చూడండి

ఆ అధిక
తెలుపును
చూడండి!
మెక్లీన్స్
వల్లనే





ఇట్లు శోధించి చూడండి

1. మీనాలుకకొనతో మీ పళ్లమీదతడమండ. జిగటగా అంటుచున్నపొర తగులుచున్నదా?
2. ఇప్పుడు బ్రష్‌తో తోమండి, మీరు చవి చూచునట్టి జలదరించే పరిశుభ్రతగల రుచి మెక్లీన్స్ పనిచేయుచున్నదనుటకు నిదర్శనం...మీ పళ్లను శుభ్రపరచుచున్నది, కాపాడుచున్నది, తెల్లగాజేయుచున్నది.
3. అధిక శుభ్రతను గమనించండి ...అధిక తెలుపును చూడండి ! మెక్లీన్స్ వల్లనే.



మెక్లీన్స్ పసుపురంగుగా
వుండే పళ్లను తెల్లగా జేయును.

MTP/UP/2-63-TL

"వాళ్లు ఇంగ్లీషు సినిమా కెళ్లారు. నాకా సినిమాలు నచ్చవనేమాట నిజమే ననుకోండి. కంపెనీగా వెళ్లేందుకు గూడా పనికిరానా ? నేను రానక్కర్లేదని సావిత్రి అన్నది. ఏదైనా తెలుగు సినిమా కెళ్లమని గౌరీపతిగారు నాకు సలహా యిచ్చేరు" అన్నాడు దిగులుగా.

"మీరేం బాధపడక్కర్లేదు. అకాడికి వాళ్లిద్దరికీ ఇంగ్లీషు సినిమాలు అర్థమౌతాయనుకుంటున్నారా ? అదోరకమైన మోజంతే. పోనీండి, మనిద్దరం హాయిగా మల్లీశ్వరికే వెడదాం. సరేనా?" అన్నాను.

అతను తలూపాడు. ఇద్దరం మల్లీశ్వరికే వెళ్లేము. ఒక మనిషిని ఎద్దేవా చేయడం సులువైనపనే గావచ్చు. మనిషికున్న విలువల జోలికి పోయి ధర కట్టడం అన్యాయం. ఎంత మంచి మనిషికైనా సహన మనేది పరిమితిలో ఉంటుంది. ఆ మంచితనంమీద ఎదటివాడు విరుచుకుపడి అపహాస్యం చేస్తే—ఏమో చెప్పలేను—పగపట్టిన మనిషి ఎన్ని దారుణాలైనా చేయుగలడని చరిత్ర చెబుతూనే ఉంది.

ఇంత మాత్రంచేత సావిత్రినీ, గౌరీపతినీ నిందించడంగానీ, నా విశాల హృదయాన్ని చాటి చెప్పాలనే తాపత్రయంగానీ, విశ్వనాథాన్ని హీరో చేయాలనే తపనగానీ, పై అభిప్రాయం తెలిజేయుదు.

ఆ రోజు అలా గడిచింది.

మరో చిత్రాతి చిత్రమైన సన్నివేశంలో గౌరీపతి ఇరుక్కున్నాడు. మా ఆఫీసుకోనాడు రెండు జడల సావిత్రి ఒచ్చినట్టే ఆనాడూ మరో యువతి గౌరీపతికోసం వచ్చింది. ఆఫీసులో కడుపుమండిన ఆసామి కాస్త బిగ్గరగానే అనేశాడు—

"అయినా ఇంత పిచ్చి పనికిరాదు సుమాండి."

ఆ ఆసామి మాటవిని నేనే నొచ్చుకున్నాను. గౌరీపతి వినివుంటే అతనికోపం తారస్థాయి నందుకోవాలి. కానీ అలా జరగలేదు. ఆ అమ్మాయితో మాట్లాడివచ్చిన తర్వాత సీట్లో కూర్చుంటూ అన్నాడు.

"రాజ్యలక్ష్మి అని మా పిన్ని కూతురు. వాళ్లఫ్రెండు పెళ్లికీ వూరొచ్చిందట, వెంట మరో యిద్దరు చెలికత్తెలతో సహా. ఈ రాత్రి పదిన్నరకి కారుమీద తిరుగు ప్రయాణంట. ఫస్టుషో సినిమాకి రమ్మంది. దాంతో సినిమా చూడటం నా కిష్టంలేదు. నేను రానని చెప్పేను. ఇదీ జరిగిన కథ. కానీ మనఫూల్స్‌కి మాత్రం బుద్ధిల్లేవు."

అదే సాయంత్రం విశ్వనాథం మా రూమ్‌కొచ్చేడు. వచ్చీ రావడంతోనే వాచీ చూసుకుని వెలుగుతూన్న సిగరెట్టు పారేసి అన్నాడు—

"ఏమైనా సరే! మనం ఈ వేళ ఇంగ్లీషు సినిమాకే వెడదాం. వాళ్లిద్దరూ వెళ్లారు."

"గౌరీపతి గూడానా?"

"వాళ్లిద్దరంటే సావిత్రి, అతనే గదండీ!" అన్నాడు మరో సిగరెట్టు ముట్టిస్తూ.

ఇంతకుముందే రాజ్యలక్ష్మి వాళ్లన్నయ్య గౌరీపతిని సినిమాకి వెడదామని అడిగింది. అతనికి ఆ అమ్మాయితో సినిమా చూడటం ఇష్టంలేదని చెప్పేడు. ఇప్పుడు అతని చెల్లి సావిత్రితోపాటు

23 వ పేజీ తరువాయి

ఇంగ్లీషు సినిమాకెడుతున్నాడు.

రాజ్యలక్ష్మి పిన్నికూతురు— అనగా — చెల్లి సావిత్రి స్నేహితురాలు, నామాంతరం— పోదరి. అతని అభిప్రాయాలు ప్రకారం అతనికి ఈ ఇద్దరూ చెల్లాయిలే! అంతవరకూ బాగానే ఉంది. రాజ్యలక్ష్మితో సినిమాకెళ్లడం ఇష్టంలేదుగానీ సావిత్రితో వెళ్లడానికిష్టపడ్డాడు. నిజమే— నా మట్టుకు నాకు చెల్లాయితో బజారుకెళ్లడంగానీ, సినిమా చూడటంగానీ ఇష్టంలేదు. కారణాలు అనేకం. ఆ విధంగా గౌరీపతి రాజ్యలక్ష్మితో సినిమాకెళ్ల లేదంటే ఒప్పుకుంటాను. కానీ, ఈ చెల్లి సావిత్రితో సినిమా చూడటంలో అతనికి ఇబ్బందులేమీ ఉండవా ? ఉన్నా అవి నిజమైన ఇబ్బందులు కావా? ఇదీ నా ప్రశ్న.

ఓ పక్క— విశ్వనాథం సినిమాకి వెళ్లే తొందరలో నన్ను తొందరచేశాడు. గబగబా బట్టలు మార్చుకుని బైటపడ్డాను. ఇద్దరమూ థియేటరు దగ్గర రిక్షా దిగాం. అప్పుడే సావిత్రీ, గౌరీపతీ థియేటర్లలోకి వెడుతున్నారు.

ఒకడు : మీ రెక్కడుంటున్నారండీ !

రెండవవాడు : ఇరవయ్యో శతాబ్దంలోనండీ !

ఎం. రాంమోహన్ (తెనాలి)

విశ్వనాథం పళ్లు నూరాడు. అతని కళ్లలో కోపం ప్రస్ఫుటంగా కనిపించింది. సినిమా మానేద్దామనుకున్నాను. కానీ ఆసరికే విశ్వనాథం టిక్కెట్లు తీసేసుకున్నాడు.

లోపలికి వెళ్లాం. సీట్లో కూర్చోబోతూ నా ముందు సీట్లో ఉన్న అమ్మాయిని చూచి ఉలిక్కిపడ్డాను. ఆమె రాజ్యలక్ష్మి! ఆమెకిరువైపులా గౌరీపతి చెప్పిన చెలికత్తెలూను.

లైట్లు ఆర్పి న్యూస్‌రీలు ప్రారంభించారు. నా పక్కన కూర్చున్న విశ్వనాథం సినిమా చూడటం మాని వెనగ్గా కూర్చున్న సావిత్రీ, గౌరీ పతుల వైపు చూస్తున్నాడు. రాజ్యలక్ష్మి కేరింతలు కొడుతూనే ఉంది.

ఇంటర్వెల్లో అనుకున్నంతా అయ్యింది. గౌరీపతినీ సావిత్రినీ రాజ్యలక్ష్మి చూచింది. చూచిన వెంటనే లేచి అటువైపు నడిచింది. విశ్వనాథంతో పాటు బైటకొచ్చేశాను. సిగరెట్లు కాల్చుకుంటూండగా రాజ్యలక్ష్మి గౌరీపతులు బైటకొచ్చేరు. మాక్కాస్త దూరంగా నించున్నారు.

"ఎవరా ఆ పిల్ల?"

"నా స్నేహితురాలు"

"నాతో సినిమాకి రానని చెప్పి ఇప్పుడెందు కొచ్చావ్?"

విషయం తెలుస్తే........."

"అబ్బ. ఆట్టే మాట్లాడకు నీ పుణ్యమాయిరి. ముందు లోపలికి పద."

విశ్వనాథం చేయి పుచ్చుకుని గేటు దాటేను. రిక్షా ఎక్కి మా రూము కొచ్చేశాము. గౌరీపతి ఎలాంటి ఇరకాటంలో నలిగిపోయి ఉంటాడో వూహించడానికే భయంగా వుంది. దానికి తగ్గట్టుగా విశ్వనాథం గౌరీపతిమీద విరుచుకుపడ్డాడు. చివరికి కొన మెరుపన్నట్టు—

"నేను అతని డైరీ సంపాయించాను మాస్టారూ చూడండి. దీన్లో మా సావిత్రి గురించి అతనెంత దారుణంగా వ్రాసుకున్నారో మీరే చదవండి." అతని జేబులోంచి డైరీ తీశాడు.

అదిరిపడ్డాను.

"మీకెలా దొరికిందీ డైరీ!"

నవ్వడం మాత్రం అమాయికంగా నవ్వేడు.

"నన్నందరూ ఫూల్ నన్నారు. కానీ ప్రేగులు లెక్కపెట్టగలను. మీ గౌరీపతి గురించి వూహింతలేనంత చవటనుగాను. అవుతే గట్టిగా వాగుతే కలిగే నష్టం మాకే గనుక మవునం వహించేను. మావయ్య సావిత్రిని నెత్తికెక్కించుకున్నాడు. ఆడపిల్లకి అతిగారాం నేర్పాడు.........."

ఇంకేదో అనబోయాడు. అతని ఆవేశం చూచిన తర్వాత నాకే భయం కలిగింది. అంచేత అతని మాటకి అడ్డుపడి అన్నాను.

"జరిగిందేదో జరిగిపోయింది. పరాయివాళ్ల డైరీని చదవడం తప్పు. దయచేసి మీరా డైరీని అతనికిచ్చేయండి. అది మర్యాద."

"ఎవరికివ్వాలో నాకూ తెలుసు మాస్టారూ!" అన్నాడు, సిగరెట్టు ముట్టిస్తూ. ఆ తర్వాత అతను లేచి నిలబడి 'గుడ్‌నైట్' చెప్పి, డైరీ తీసుకుని వేగంగా వెళ్లిపోయాడు.

అవమానాన్ని మనిషి సహించలేడు. అందునా సాక్షాత్తూ ఒక ఆడపిల్లా, ఒక కుర్రాడు కలిసి మరో కుర్రాడిని ఎద్దేవాచేయడం!?

విశ్వనాథం రుద్రు డయ్యాడు. ఇదిమాత్రం నిజం.

*　　*　　*

ఈ కథకి ముగింపు అతి భయంకరముగా వ్రాయాలని మొదట్నుంచీ అనిపించలేదు. దీన్లో ప్రత్యేకంగా నేనెవర్నీ దూషించనూ లేదు. గౌరీపతి అనే వ్యక్తి— కాలం కలిసి రాకపోతే— నేనే కావచ్చు. కథలు వ్రాసేవాళ్లలోనే గౌరీపతి ఉంటాడనీ నా అభిప్రాయంకాదు. ఆ మాటకొస్తే స్వజాతిమీద వల్లమాలిన పక్షపాత బుద్ధి నాకు.

ఇప్పటికీ విశ్వనాథం గౌరీపతి గురించి అంటాడు.

"అతను రెండు రకాల మనిషి. 'పోదరి' అని అతని పరిచయాన్ని ప్రారంభించకపోతే— ఏమో సావిత్రి నాకు దక్కేది కాదేమో. కానీ అంత ధైర్యం అతనికెక్కడిదొచ్చింది మాస్టారూ! వీళ్లంతా ముసుగులో దాక్కున్న దొంగలు."

గౌరీపతిలాటి మనిషిమీద జాలి ప్రదర్శించేది నేను ఒక్కణ్నేనేమో! ★